క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయండి



ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు

మంత్రాలయం : వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సూచించారు. ఇటీవల టీడీపీ నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆమె భర్త రామచంద్ర నాయుడు శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్ సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ తరఫున అండగా ఉంటామని చెప్పారు.

పోస్టాఫీసులో నిలిచిన ఆన్‌లైన్ సేవలు

మంత్రాలయం రూరల్: మంత్రాలయం ఉప తపాల కార్యాలయంలో వారం రోజులుగా ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. ఈనెల 2వ తేదీన అర్ధరాత్రి వీచిన గాలులకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కార్యాలయంలో ఉన్న సీపీయూ కాలిపోయింది. దీంతో ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడింది. సర్వర్లు పనిచేయకపోవడం, వాటి అనుసంధానంగా ఉండే కంప్యూటర్లు వృథాగా మారాయి. కేవలం మాన్యువల్ సేవలు మాత్రమే అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదంపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు సిబ్బంది తెలిపారు. సర్వర్లను జిల్లా కార్యాలయం నుంచి టెక్నీషియన్లు వచ్చి రిపేర్ చేయాలని చెబుతున్నారు.

మొక్కల పంపిణీ



టెంకాయ మొక్కలను రైతులకు అందజేస్తున్న ఏపీడీ పక్కీరప్ప

కోసిగి: ఉపాధి హామీ పథకం కింద రైతులకు మంజూరైన మొక్కలను ఏపీడీ పక్కీరప్ప, ఏపీఓ జయరాం శనివారం పంపిణీ చేశారు. మండలానికి 170 ఎకరాల్లో నాటుకునేందుకు 12వేల కొబ్బరి మొక్కలు వచ్చాయని ఏపీడీ తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించాలని రైతులకు సూచించారు. బతికి ఉన్న మొక్కలకు మెయింటెనెన్స్ గ్రాంట్ కింద అలవెన్స్ కూడా రైతుల ఖతాల్లో జమ అవుతుందని చెప్పారు. వీటితో పాటు జామ, అంజూర, మామిడి మొక్కలు కూడా వస్తాయన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

పెద్దకడబూరు : రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 107 మంది రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారికి జామ, నేరేడు, కొబ్బెర, మామిడి, నిమ్మ వంటి 17వేల మొక్కలను ఇస్తున్నామని చెప్పారు.

పంటల బీమా మంజూరు

కౌతాళం: గత ఖరీఫ్ పంటలు నష్టపోయిన మండలంలోని రైతులకు రూ.1.06 కోట్ల బీమా మంజూరైందని మండల వ్యవసాయాధికారి శేషాద్రి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పంట బీమా కింద ప్రభుత్వం శనివారం బీమా మొత్తాన్ని జమ చేసిందన్నారు. అధికంగా ఉల్లి, పత్తి పంటలకు బీమా వచ్చిందన్నారు. 1,250 ఎకరాలకు గాను 1,656 మంది రైతులకు రూ.1,06,05,182 విడుదలైందని వివరించారు.

శ్రీ మఠంలో కర్ణాటక హైకోర్టు జడ్జి



మంచాలమ్మకు నమస్కరిస్తున్న జడ్జి శ్యాంసుందర్

మంత్రాలయం: శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక హైకోర్టు జడ్జి శ్యాంసుందర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం మంత్రాలయం వచ్చారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనంను దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

నివాళి

పెద్దకడబూరు : మండలంలోని కంబదహాల్ గ్రామానికి చెందిన ఉపాధి మేటి, గృహసారధి అగ్రహారం బోయ మల్లికార్జున శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తంరెడ్డి శనివారం గ్రామానికి చేరుకొని మృత దేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తోటి మేటీలు మల్లికార్జున కుటుంబానికి రూ. 15వేలు అందజేశారు.

ప్రజల గుండెల్లో వైఎస్సార్



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



మాలపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఆదోనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు..



కౌతాళంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కోసిగిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



కుంబళనూరు క్యాంపులో కేక్ పంచుకుంటున్న దృశ్యం



గుడికంబాళిలో వైఎస్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు



పెద్దహరివాణంలో..



పెద్దకడబూరులో నివాళులర్పిస్తున్న దృశ్యం



బాపులదొడ్డిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

- రాజన్న చొరవతోనే పులికనుమ
- రూ.70 కోట్లతో 6 లిఫ్ట్ ఇరిగేషన్ల మంజూరు
- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి
- ఆదోనిలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

మంత్రాలయం: మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో కొలువయ్యారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో నిర్వహించి వైఎస్సార్ జయంతి, రాష్ట్ర రైతు దినోత్సవం వేడుకల్లో వైఎస్సార్ సీపీ నేత వై.ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ జి.భీమిరెడ్డి, మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, రామకృష్ణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ముందుగా రాఘవేంద్ర కూడలిలో రాఘవేంద్రస్వామి విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో పులికనుమ ప్రాజెక్టు నిర్మించారన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో జరిగిన టీడీపీ బస్సు యాత్రలో నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని ప్యాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రెండు సార్లు ప్రతిపక్షంలో ఉన్నాం. టీడీపీ హయాంలో గెలిచిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను కాదని ఇన్‌చార్జ్‌లకు నిధులు కేటాయించి ప్రతి పనిలో పర్సెంటేజీ తీసుకున్న చరిత్ర మీదేనన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో మీరేమి చేశారో... 2019 నుంచి 2023 వరకు మేమెన్ని అభివృద్ధి పనులు చేశామో చర్చించేందుకు మా నాయకులు సిద్ధంగా ఉన్నారని సవాల్ విసిరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన వెంటనే నియోజకవర్గానికి రూ.70 కోట్లతో 6 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరు చేశారని, వాటి పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కౌతాళం మండలంలోని ఏరిగేర గ్రామంలో తాగునీటి సమస్య ఉండటంతో ఎస్ఎస్ ట్యాంకు నుంచి రూ.50 లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేయడమే కాకుండా వల్లూరు చెరువును ఎంపీ నిధులు రూ 30 లక్షలతో మట్టిని తొలగించి 500 ఎకరాలకు సాగునీరు ఇస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మంత్రాలయం జెడ్పీ ఉన్నత పాఠశాల నిర్మాణానికి రూ. 3 కోట్లు మంజూరు చేయించడమే కాకుండా నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మా సోదరుడు వై.సీతారామిరెడ్డి పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులతో కలిసి చర్చించి పాఠశాల నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. గవిగట్టులో 2 ఎకరాలు,హెచ్.మురవణి 2 ఎకరాలు, జంపాపురంలో ఎకరా భూమిని కొనుగోలు చేసి పాఠశాల ఇచ్చామని తెలిపారు. తిక్కారెడ్డి లాగా తూము పగులగొట్టి నీటిని మళ్లించలేదని, బియ్యం వ్యాపారం పేరుతో మోసం చేసి జైలుకు పోలేదని, నీరుచెట్టు పేరుతో పర్సెంటేజీ తీసుకోలేదని ఎద్దేవా చేశారు. మంత్రాలయంలో 16 ఎకరాల్లో 650 మందికి, కోసిగి 1,250 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని చెప్పారు. నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన 31 దేవాలయాలకు రూ.10 లక్షల చొప్పున రూ 3.10 కోట్లు టీటీడీ తరఫున నిధులు తీసుకొచ్చామనిరు. మాలపల్లిలో గురుస్వామి, రచ్చమర్రిలో వెంబోబా,బొజ్జప్ప, తుంగభద్రలో బాబిరెడ్డి, కృష్ణారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు, కిరణ్ మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్లభీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్‌ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆదోని అర్బన్ : వైఎస్సార్ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌ఆర్‌లేబర్ కాలనీలోనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ తన పథకాలతో ప్రజలను ఆదుకున్నారని కొనియాడారు.

కౌతాళం: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం వైఎస్సార్ 74వ జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కౌతాళంలో మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్‌దినకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. బదినేహాల్ గ్రామంలో వీరభద్రగౌడ్ ఉప సర్పంచ్ ప్రసన్నగౌడ్ ఆధ్వర్యంలో, ఎరిగేరి గ్రామంలో సర్పంచ్ గోవిందు, గ్రామ ఇన్‌చార్జి నీలకంఠరెడ్డి, కుంబళనూరు క్యాంపులో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. గుడికంబాలి గ్రామంలో సర్పంచ్ సిద్దేశ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి మహిళలతో కలిసి పాలభిషేకం చేశారు. ఉప సర్పంచ్ తిక్కయ్య, రాజ్‌అహ్మద్, వడ్డెరాము, భీమేష్, ఈరన్న, మాజీ ఎంపీటీసీ ఉమకాంత్ రెడ్డి, మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోసిగి: పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని చిరస్మణీయుడుగా వైఎస్సార్ నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ పి. మురళీ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక హనుమాన్ జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. డి.బెళగల్ గ్రామంలో శనివారం ఉదయం పనులకు వెళ్లిన చోట ఉపాధి హామీ కూలీలు వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల కన్వీనర్ బెట్టన గౌడ, నాడుగేని నరసింహులు,ఎంపీపీ ఈరన్న, ఐరన్‌గల్లు శ్రీనివాస రెడ్డి, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు మహంతేష్ స్వామి, మాణిక్య రాజు, మంగమ్మ,జగదీష్ స్వామి, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్, కోఆప్షన్ మెంబర్ షౌకత్ ఆలి, దొడ్డి నరసన్న, నరసింహులు గౌడ, బుళ్లి నరసింహులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పెద్దకడబూరు : వైఎస్సార్ జయంతిని మండలంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. పెద్దకడబూరులో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు.. బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు.సర్పంచ్ రామాంజనేయులు, వైస్ సర్పంచ్ విజయేంద్రరెడ్డి, కోసిగి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ముక్కరన్న, మాజీ ఎంపీపీ రఘురాముడు, నాయకులు రవిచంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి, నవీన్‌రెడ్డి, చంద్రశేఖర్, బ్రహ్మయ్య, అర్లప్ప, లింగన్న, మహదేవ పాల్గొన్నారు.

ఆదోని టౌన్ : మహానేత వైఎస్సార్ జయంతిని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎస్కేడీ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, రైతులు, అభిమానులు ర్యాలీగా గోస్ ఆస్పత్రి రోడ్డులోని రాజన్న విగ్రహం వద్దకు చేరుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళుర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకుకార్యకర్తలు, నాయకులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకొని వారి గుండెల్లో కొలువుండిపోయారని కొనియాడారు.

ఆదోని రూరల్ : మండలంలోని 44 గ్రామాల్లో శనివారం వైఎస్సార్ 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. విరుపాపురం గ్రామంలో జెడ్పీటీసీ అరుణమ్మ, మాజీ జెడ్పీటీసీ ఆనంద్, సర్పంచ్ ప్రహ్లాదయాదవ్ ఆధ్వర్యంలో, పెద్ద హరివాణం గ్రామంలో వైస్ ఎంపీపీ పుష్పలత, సర్పంచ్ రాముడు, వైస్ సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, మండిగిరిలో శేషిరెడ్డి , ధణాపురంలో ఈరన్నగౌడ్ , నాగనాధనహళ్లిలో తిమ్మారెడ్డి, వల్లభరెడ్డి, హుల్లెప్ప, కపటి గ్రామంలో మాజీ సర్పంచ్ రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవేంద్ర, కడబూరయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రశేఖర్‌రెడ్డి, కరెప్ప, మెడికల్ నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, మెడికల్ నాగరాజు, వీరేష్, గోవర్ధన్‌రెడ్డి, సంతోష్, గోపాల్‌రెడ్డి, మారెప్ప, లింగన్న, భాగ్యప్ప, బసవరాజ్, హనుమంత రెడ్డి, యువరాజ్, కడితోట ఈరన్న, దమ్మర లక్ష్మన్న, రాజు, వీరారెడ్డి పాల్గొన్నారు.

సొంతంగా పార్టీ పెట్టి పోటీ చెయ్..

టీడీపీని ఎన్టీఆర్ వారసులకు అప్పగించి సొంతంగా పార్టీ స్థాపించి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సాయి సవాల్ విసిరారు. నాడు కాంగ్రెస్‌తో పాటు మీరందరూ కలిసి వేధించినా దమ్మున్న నాయకుడిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ పెట్టి రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కాని ఓటింగ్ శాతంతో అధికారంలోకి వచ్చారని అలా నువ్వు చెయ్యగలవా అంటూ ప్రశ్నించారు. నీ కుట్రలు, కుటిల రాజకీయాలకు మరోసారి పరాభవం తప్పదన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, పట్టణ గౌరవాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, చైర్‌పర్సన్ బోయ శాంత, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్‌లు శాంత, రేణుక, మస్తాన్, పట్టణ అధ్యక్షుడు దేవా, కౌన్సిలర్లు నగరూరు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వరరెడ్డి, చలపతి, దుర్గప్ప, సురేష్, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాసు, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, వైస్ చైర్మన్ తిమ్మప్ప, వైస్ చైర్మన్లు నరసింహులు, మహ్మద్‌గౌస్, మాజీ ఎంపీపీ పంపాపతి పాల్గొన్నారు.

హంపి పీఠాధిపతికి తులాభారం



తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం

చిప్పగిరి: మండలంలోని గుమ్మనూరు గ్రామంలో శనివారం హంపి పీఠాధిపతి విద్యానంద భారతి పర్యటించారు. ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతికి రూ.5, 2, 1 నాణేల తో తులాభారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీధర్, బాలాజీ, చైతన్య, రాజన్న తదితులు పాల్గొన్నారు.

ఎల్లార్తి దర్గా పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు

హొళగుంద: ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలకు వచ్చే భక్తులకు, స్థానికులకు ఇబ్బందికరంగా ఉన్న చెత్తచెదారం తొలగింపు పనులు శనివారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లికార్జున ఆధ్వర్యంలో ట్రాక్టరు పెట్టి దర్గాల పరిసరాల్లో, ఇతర ప్రాంతాల్లో చెత్తచెదారాన్ని, మురుగునీరు తొలగించారు. అదేవిధంగ ప్రధాన రోడ్లలో ముళ్ల కంపల తొలగింపు పనులు చేపట్టారు.

గురజాలలో డీఎస్పీ పూజలు

నందవరం : దక్షిణ కాశిగా పేరు గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం గురజాల శ్రీ రామలింగేశ్వర స్వామి క్షేత్రాన్ని శనివారం ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామాంజనేయులు దంపతులు దర్శించుకున్నారు. ముందుగా డీఎస్పీని ఆలయ మర్యాదలతో ట్రస్టు బోర్డు చైర్మన్ నరసింహులు ఆహ్వానం పలికారు. అనంతరం డీఎస్పీ దంపతులు రామలింగేశ్వర స్వామికి, పార్వతి దేవికి జలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన వంటి విశిష్ట పూజలు గావించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ డీఎస్పీని శాలువ, పూలమాలతో సన్మానించారు. పూజారి హంపేష్‌స్వామి స్వామి వార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం పడి మహిళకు గాయాలు

నందవరం : మండలంలోని జోహారాపురం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపడి మహిళ లలితకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. శనివారం గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ పక్కన ఉన్న కాలనీలో నాగిశేషిరెడ్డి ఇంటి వద్ద పాత విద్యుత్ స్తంభం ఉంది. దాని తొలగించాలనే ఉద్దేశంతో మూడు రోజుల కిత్రం కొత్త విద్యుత్ స్తంభాన్ని పాతారు. అనంతరం విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. ఇంటి ముందు ఉన్న పాత విద్యుత్ స్తంభం విరిగి తీగలపై పడంటంతో కొత్త స్తంభం విరిగి అక్కడే ఉన్న లలిత తలపై పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిక్షించి మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

ఆదోని అర్బన్ : కౌతాళం మండలం బదినేహాల్ గ్రామానికి చెందిన కన్నయ్య కుటుంబ కలహాలతో ఈనెల 6న ఇంట్లో పురుగుందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలో ఉన్న కన్నయ్యను బంధువులు ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడని కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. మృతుడి తల్లి పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. కాగా మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

కోసిగి: స్థానిక కడపాళెం 3వ వార్డులో నివాసం ఉంటున్న అంపమ్మ అనే మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కొద్ది కాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. నొప్పి భరించలేక శనివారం పురుగు మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం రుగైన వైద్యం కోసం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వెల్డింగ్ షాపులో చోరీ

ఆదోని అర్బన్ : పట్టణ శివారులోని మాధవరం రోడ్డులోని మహబూబియాకు చెందిన వెల్డింగ్ దుకాణంలో చోరీ జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు.. రేకుల షెడ్ దుకాణంలో రేకును వంచి దుకాణంలోకి చొరబడి రూ.40 వేల విలువజేసే వెల్డింగ్ సామ్రగిని దొంగలించారని చెప్పారు. యథావిధిగా శనివారం దుకాణం తెరవడానికి వెళ్లగా రేకులు వంగి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

శ్రీహరికోటకు ప్రత్యేక బస్సులు

ఎమ్మిగనూరు టౌన్: శ్రీహరి కోటలో ఈనెల 14న ఇస్రో ప్రయోగించనున్న చంద్రాయన్- 3 లాంచింగ్ వీక్షణకు ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో నుంచి విద్యార్థులు, ప్రజల కోసం అద్దె ప్రతిపాదికన ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడుతున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్ శనివారం తెలిపారు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. ఆసక్తి గలవారు అడ్వాన్స్ కట్టి బుక్ చేసుకోవచ్చాన్నారు. అలాగే ఈనెల 31న అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సు రూ.2200 టికెట్‌తో బస్సు వెళ్తుందని చెప్పారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రణమండల ఆంజనేయస్వామి

ఆదోని అర్బన్ : పట్టణ శివారులోని రణమండల కొండలో వెలిసిన రణమండల ఆంజనేయస్వామికి ఆషాడమాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో కార్తీకమాస నిత్య ప్రసాదసేవా సమితి వారు స్వామివారికి ఫల పంచామృతాభిషేకం, సింధూరసేవ, తులసీహారం, పూల అలంకరణ నైవేద్యం, మహామంగళహారతతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కౌతాళం: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు అధికంగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. సుళేకేరి గ్రామ శివారులో వెలసిన బుడుములదొడ్డి ఆంజనేయస్వామి దేవాలయం, అగసలదిన్నె, ఎరిగేరిలో వెలసిన పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తెల్లవారుజామున 5 గంటకు అర్చకులు స్వామికి సుప్రభాత సేవ, మహామంగళహారతి, ఆకుపూజ, పంచామతాభిషేకం వంటి పూజలు జరిపించారు.

జయప్రదం చేయండి

ఆదోని రూరల్ : సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు జరిగే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు కేటాయించి సాగు, తాగునీరు, పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. నాయకులు పి.ఎస్.రాధాకృష్ణ, లక్ష్మన్న, లింగన్న, తిక్కప్ప, అనీఫ్‌బాషా, పరమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

ఆదోని సెంట్రల్: విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలలో నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. శనివారం నెహ్రూ మెమోరియల్, పురపాలక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలసి విన్నవించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భరత్ కుమార్, నాయకులు నాగరాజు, గణేష్, శశిధర్, తరుణ్ పవన్, రాజు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధనకు ఉద్యమిద్దాం

ఆదోని రూరల్ : ఎస్సీ వర్గీకరణ సాధనకు ఈనెల 15వ తేదీన ఆదోనిలో చేపట్టే సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ బండారి హనుమంతు మాదిగ, పి.ఎస్.వీరేష్ మాదిగ, ఎస్.నాగప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి గిడ్డయ్య, పట్టణాధ్యక్షుడు గుమ్మల బాలస్వామి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని దళితవాడల్లో కరపత్రాలు పంచారు.